# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 28, మే 2023 8 పేజీలు




## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక టీఎన్‌జీఓస్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులతో సదస్సు నిర్వహించారు.

## నిర్మల్ టిఎస్ ఆర్టీసీ బస్టాండ్‌కు రానున్న

# కొత్తకళ

2 లో..

- కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంతో నయా లుక్
- నిర్మల్ బస్‌స్టేషన్‌లో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం
- అధికారుల సమీక్షలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, టిఎస్ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* నిర్మల్ టిఎస్ ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను మరింత అభివృద్ధి చెసేందుకు శనివారం రోజు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మెన్, నిజామాబాద్ గ్రామీణ నియోజక వర్గ శాసన సభ్యులు బాజి రెడ్డి గోవర్ధణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

## శాఖలన్నీ రైతు వేదికలను వినియోగించుకునేలా....




వివరాలు 2 లో..

# ఆదేశాలు

- ఇంత వరకు వ్యవసాయశాఖకే పరిమితం
- అన్ని శాఖల అధికారులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు



*నడిగూడెం, మే 27 ప్రభాతవార్త* మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దేశానికి వెన్నుముక రైతు. రైతులు నిరంతరం శ్రమిస్తేనే పంటలు పండు తాయి. తద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగు తుంది. పాలకులు రైతులను అన్ని విధాలుగా మంచిగా చూసుకున్నప్పుడే నాలుగు మెతుకులు తినే భాగ్యం ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. ఈ నేపధ్యంలో రైతులను సంఘటితం చేసేందుకు రైతులంతా ఒక చోట చేరి వ్యవసాయం, పంటల సాగు తదితర అంశాలు చర్చించుకునే నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు వేదికలను నిర్మించింది.

## నూతన సమీకృత కలెక్టరేట్ పనులను పరిశీలించిన

# జిల్లా కలెక్టర్, ఎస్పీలు



వివరాలు 2 లో..

నిర్మల్ జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీలు

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రారంభించే నిర్మల్ జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ పనులను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్ కుమార్‌లు శనివారం రోజు నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మల్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ సముదాయం నూతన కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో జిల్లా కలెక్టర్ కలియ తిరుగుతూ నిర్మాణ పనులను సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకుని పరిశీలించారు.

## ఆలయ భూముల పరిరక్షణకు

# చర్యలు తీసుకుంటాం



- యాదాద్రి భక్తులకు సౌకర్యాల మెరుగుపర్చాలి
- యాదాద్రి భూముల సంరక్షణకు ఏపీ ప్రభుత్వం సహకరించాలి
- దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి
- దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమీక్షా

8వ పేజీలో...

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* ఆలయాల అభివృద్ధి, దేవాదాయ భూముల సంరక్షణతో పాటు ఆలయాలకు వచ్చే భక్తులు సంతృప్తి చేందేలా సౌకర్యాలు కల్పిస్తున్నామని దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. దేవాదాయశాఖ ఉన్నతాధికారులతో శనివారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు.

# రైతుల భూములను తిరిగి ఇచ్చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ మండలంలోని యాపలగూడ రామాయి గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన రైతులకు సంబంధించిన పొలాలను గత మూడు నాలుగు సంవత్సరాల కిందట రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ కోసమని రైతులను మభ్యపెట్టి రైతుల వద్ద నుంచి భూములు తీసుకున్నారు. మూడు సంవత్సరాలు అవుతున్న పనులు ప్రారంభించక పోవడంతో మా భూములు మాకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం రైతులు ఆందోళన చేపట్టారు. శనివారం రేణుక సిమెంట్ కోసం ఇచ్చిన రైతుల పొలాల్లోకి రైతులందరూ కట్టకట్టుకొని వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు వెళ్లిన



వాళ్లను అడ్డుకొని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. దీనిని చూసిన బీజేపీ రాష్ట్ర నాయకురాఉల సుహాసినిరెడ్డి, జిల్లా యూత్ నాయకులు శరత్, మండల అధ్యక్షులు సంతోష్ రైతులకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ తీసుకొని మా భూములు మాకు ఇప్పించాలని కోరారు. ఆ పరిస రాల్లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలీసులు వారిని అడ్డుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. జిల్లా అధి కారులు, స్థానిక ఎమ్మెల్యే పట్టించు కోక పోవడం వల్లే ఇలాంటివి జరుగు తున్నాయని, ఇలాంటి అక్రమాలను వస్తే పోలీసులు బీజేపీ నాయకులను కార్య కర్తలను, రైతులను ఆరెస్ట్ చేసే విధంగా చేయడం సమంజసం కాదన్నారు. వెంటనే రైతులకు ప్రభుత్వం చేయాలని కోరారు.

# శాఖలన్నీ రైతు వేదికలను వినియోగించుకునేలా ఆదేశాలు

నడిగూడెం, మే 27 ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** పాలకులు రైతులను అన్ని విధాలుగా మంచిగా చూసుకున్నప్పుడే నాలుగు మెతుకులు తినే భాగ్యం ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. ఈ నేపథ్యంలో రైతులను సంఘటితం చేసేందుకు రైతులంతా ఒక చోట చేరి వ్యవసాయం, పంటల సాగు తదితర అంశాలు చర్చించుకునే నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు వేదికలను నిర్మించింది. శాస్త్రవేత్తలతో రైతులకు రైతు వేదికల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు ఏ ఏ మోతాదులో వాడాలి, పంటల సాగులో అంత రించాల్సిన పద్ధతులు, పంటల అధిక దిగుబడి సాధనకు సూచనలు తదితర అంశాలపై రైతు వేదికల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయశాఖకు సంబంధించిన కార్యక్రమాలన్నీ మండలాల స్థాయిలో రైతు వేదికల నుండి జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు వేదికలను మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు ఉపయోగించుకోవచ్చు. రైతు సదస్సులు, సమావేశాలకే పరిమితం చేయకుండా వివిధ శాఖల అధికారులు కూడా సమావేశాలు నిర్వహించుకునే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇంత వరకు రైతు వేదికల్లో వ్యవసాయ శాఖకు సంబంధించిన సద స్సులు మాత్రమే నిర్వ హించారు. ఇక నుండి మిగిలిన శాఖలకు కూడా వెసులుబాటు కలిగింది. వానాకాలం, యాసంగి సీజన్‌లు ప్రారంభమయ్యే సమయంలో, ఆ తరువాత కొద్ది రోజులు మాత్రమే రైతు వేదికలను రైతులు ఉపయో గించుకునే వారు. మిగిలిన రోజుల్లో రైతు వేదికలతో అంతగా పని ఉండడం లేదని గమనించిన ప్రభుత్వం వివిధ శాఖల అధికారులు రైతు వేదికల్లో శాఖాపరమైన సమావేశాలు నిర్వహించుకోవచ్చని ఆదేశించడంతో పూర్తి స్థాయి వినియోగంలోకి రానున్నాయి. రాష్ట్రంలో ఒక్కొక్క రైతు వేదికను రూ. 22 లక్షల వ్యయంతో నిర్మించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ 31 అక్టోబర్, 2020న జనగాం జిల్లా కొడకండ్లలో తొలి రైతు వేదిక భవనాన్ని ప్రారంభించారు. ఆ తరువాత రాష్ట్రమంతటా 2604 రైతువేదికలను నిర్మించి ఆయా క్లస్టర్లలో ప్రారంభించారు. ప్రతి ఐదు వేల ఎకరాల సాగు విస్తీర్ణాన్ని వ్యవసాయ క్లస్టర్‌గా విభజించి ఏఈవోలను నియమించి రైతు వేదికలను ప్రభుత్వం ప్రారంభించింది. రైతులు సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా వేదికలను నిర్మించి సౌకర్యాలు కూడా కల్పించారు. వీటిల్లో రైతు సమన్వయ సమితి సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారు. భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాలు కూడా ఈ వేదికల ద్వారా వెల్లడిస్తారు. పంటల సాగులో రైతుల




సందేహాలను నివృతి చేయడంతో పాటు అధిక దిగుబడి సాధనకు అవగాహన కల్పిస్తారు. అంతే కాకుండా ఈ వేదికల నిర్వహణకు గాను ప్రభుత్వం నెలకు రూ. 9 వేలు ఏప్రిల్, 2022 నుండి అందజేస్తుంది. విద్యుత్ బిల్లుల చెల్లింపు, రైతు సదస్సుల నిర్వహణ తదితర ఖర్చుల నిమిత్తం ఈ పైకాన్ని వినియోగిస్తారు. మండల కేంద్రాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. సమావేశాల నిర్వహణకు పలు సందర్భాల్లో ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ క్రమంలో విశాలంగా ఉన్న రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కుర్చీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు ఉండడంతో వివిధ శాఖల అధికారులు పూర్తి స్థాయిలో రైతు వేదికలను ఉపయోగించుకోవచ్చు. వ్యవసాయ విస్తరణాధికారులు(ఏఈవో) రైతు వేదికల వద్ద నిత్యం అందుబాటులో ఉంటారు. రైతులకు సూచనలు, సలహాలు ఇస్తూ వ్యవసాయశాఖ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# నిర్మల్ టిఎస్ ఆర్టీసీ బస్టాండ్‌కు రానున్న కొత్తకళ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ టిఎస్ ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను మరింత అభివృద్ధి చెసేందుకు శనివారం రోజు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మెన్, నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ శాసన సభ్యులు బాజిరెడ్డి గోవర్ధణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్మల్ టిఎస్ ఆర్టీసీ ప్రయాణీకుల ప్రాంగణాన్ని కమర్షియల్ కాంప్లెక్స్‌గా నిర్మించేందుకు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. నూత నంగా నిర్మించే టిఎస్ ఆర్టీసీ కమర్షియల్ కాంప్లెక్స్ వద్ద సెల్లార్, జి ప్లస్‌వన్, శుభ కార్యాలకు నిర్వహించే హాల్ ఒకటి, లక్ష ఎస్ఎఫ్టితో నిర్మాణం చేయడం జరుగు తుందన్నారు. టిఎస్ ఆర్టీసీ ద్వారా 35 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కమర్షియల్ కాంప్లెక్స్‌లలో 53 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నా రమని, సంస్థ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సహకారంతో టిఎస్ ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ రాష్ట్రంలో ఉన్న అన్ని బస్టాండ్‌లను



అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టిసారించారు. నిర్మల్ ప్రయాణ ప్రాంగణాన్ని కమర్షియల్ బస్టాండ్‌గా నిర్మాణం చేసేందుకు కొత్తగా తీసుకో వాల్సిన నిర్ణయాలను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో చర్చించారు. టిఎస్ ఆర్టీసీ సంస్థకు వీలైనంత ఆదా యాన్ని తీసుకొచ్చేందుకు బస్టాండ్‌లను ఆధు నీకరించి ప్రయాణీకులను ఆకట్టుకునేవిధంగా చర్యలు తీసు కుంటున్నారు. ఇప్పటికే నిర్మల్ బస్‌స్టేషన్‌కు టిఎస్ ఆర్టీసీ నూతనంగా ప్రారం భించిన ఏసీ బస్సులను, సూపర్ లగ్జరీ బస్సులను హైదరాబాద్ కేంద్రంగా సర్వీసులను నడ పడం జరు గుతుందన్నారు. ప్రయాణీకులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు బస్టాండ్‌ను అభివృద్ధి చేయడం జరుగు తుందన్నారు. 1.3 ఎకరా లలో అత్యాధునిక హంగులతో మెరు గైన సౌకర్యా లతో కమర్షియల్ కాంప్లెక్స్‌ను నిర్మించడం జరుగు తుందన్నారు. ఈ కాంప్లెక్స్‌లో పార్కింగ్ సదుపాయం కోసం సెల్లార్, జి ప్లస్ వన్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం టిఎస్ ఆర్టీసీ యాజ మాన్యం రూ.35 కోట్ల నిధులను సమకూ ర్చుకోవడం జరుగు తుంద న్నారు. ఈ కాంప్లెక్స్‌లో ప్రయాణీకుల కోసం 53 స్టాళ్లను నిర్మాణం చేయడం జరుగుతుందని చెప్పారు. వెయిటింగ్ హాల్స్, బస్సుల కోసం వేచి ఉన్న వారికోసం ఎల్సీడి తెరలు కూడా ఏర్పాటుచేయడం జరుగు తుందన్నారు. మరో 10 తరాలకు అడ్వాన్సుగా ఈ కమర్షియల్ కాంప్లెక్స్‌ను నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్టీసీ అధికారులు, ఈడిఈ వినోద్ కుమార్, టిసిఎం విజయ్ కుమార్, సీసీఈ రాంప్రసాద్, సివిల్ ఇంజనీర్ మహేష్, ఇతర ఆర్టీసీ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక టీఎన్‌జీఓస్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులతో సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అంగరంగ ఈ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. ప్రతి రోజు ఈకార్యక్రమం ఉంటుందో మనందరికీ తెలుసు ఆ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయడానికి మండల అధికారులు, గ్రామ స్థాయి అధికారులు అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే పూర్తవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సహాయ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ ప్రారంభించే నూతన సమీకృత కలెక్టరేట్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రారంభించే నిర్మల్ జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ పనులను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్ కుమార్‌లు శనివారం రోజు నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మల్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ సముదాయం నూతన కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో జిల్లా కలెక్టర్ కలియతిరుగుతూ నిర్మాణ పనులను సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకుని పరిశీలించారు. భవనం ఆవరణలో జరుగుతున్న సుందరీకరణ, గార్డెనింగ్, హెలీప్యాడ్ తదితర పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తుది మెరుగులు దిద్దే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ప్రాంగణంలో గార్డెనింగ్, మొక్కలు నాటడం సుందరీకరణ పనులు పెండింగ్ లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నిచోట్ల మొక్కలు నాటాలని పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం తలపించేలా మొక్కలు నాటాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. ప్రారంభోత్సవం అనంతరం సభ నిర్వహించే స్థలాన్ని ఎస్పీతో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని, మైక్ సిస్టంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, వీటిపైన మరింత ప్రత్యేక శ్రద్ధ కనబర్చి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు కళాశాలల్లో ఫీజుల పేరుతో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని సామాజిక కార్యకర్త ఉప్పులేటి నరేష్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేష్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం లేక పోవడంతో ప్రభుత్వ నిబంధనలు పక్కనపెట్టి ఇష్టానుసారంగా లక్షల రూపాయలు ఫీజుల పేరుతో తల్లిదండ్రుల నుండి నిలువునా దోపిడి చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# దళితబంధులో అవినీతి రాజుకుంది

## - బీజేపీ పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్

సారంగాపూర్, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ మండల కార్యవర్గ సమావేశం కర్ణాకర్ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో మండల అధ్యక్షుడు కరిపె విలాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు నరేంద్రమోడీ వైపు చూస్తున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో అభివృద్ధి చూస్తే ఇటు రాష్ట్రంలో దళితబంధు పథకంలో ఎమ్మెల్యేల అవినీతి, బంధన్ అకౌంట్ ద్వారా బ్యాంక్ అకౌంట్‌లో నేరుగా డబ్బులు పడుతున్నాయన్నారు. అవినీతికి అడ్డుకట్ట వేశారన్నారు. కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు, అయోధ్య నగరంలో శ్రీరామ మందిరం, ముద్రలోన్, ఉజ్వల యోజన లాటి అనేక నరేంద్రమోడీ ప్రభుత్వ పథకాలు, వమాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం ద్వారా నెలరోజులపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు మండల ఇంచార్జి రాచకొండ సాగర్, బీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, స్టడీ సర్కిల్ రాష్ట్ర కన్వీనర్ కుమ్మరి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శులు జికె చాణక్య, తేజునాయక్, నాయకులు జాదవ్ వినోద్, మైస శేఖర్, శేఖర్‌గౌడ్, నవీన్, మాజీ ఎంపిపి చెన్న రాజేశ్వర్, నాయకులు రామ్ శంకర్ రెడ్డి, శ్యామల వీరయ్య, సాహెబ్‌రావు, మధు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్‌తో మార్నింగ్‌వాక్ చేసిన మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :





నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మిని స్టేడియంలో శనివారం రోజు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నిర్మల్ వాకర్స్ సభ్యులతో మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి వాకర్స్ సభ్యులతో నడుస్తూ పలు విషయాలపై చర్చించారు. అంతేకాకుండా ప్రతీ ఒక్కరితో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న పలు సమస్యలను వాకర్ సభ్యులు మహేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. బీజేపీ అధికారంలోకి రాగానే సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తామని వారికి హామీనిచ్చారు. జిల్లాలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై పోరాటం చేస్తామని అన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భైంసా పట్టణంలోని అన్ని గ్రామాలకు కలిపి 81 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేనివిధంగా ఆడబిడ్డల పెండ్లిళ్లకు సీఎం కేసీఆర్ పెద్ద దిక్కువగా వారి కుటుంబానికి ఒక లక్ష నూటపదహారు రూపాయలను అందజేయడం హర్షనీయమని అన్నారు. సంక్షేమ పథకాలు అమలుచేసి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపిడివో, జడ్పిటిసి సోలంకి దీప్తి భీంరావు, ఎంపిపి కల్పన గణేష్, వైస్ ఎంపిపి గాజుల గంగాధర్, కో ఆప్షన్ సభ్యులు గజానన్, సర్పంచ్‌లు దుప్పి గణేష్, అనసూయ, పోతన్న, కళావతి, చంద్రకాంత్, కవిత, రాజేంధర్, పెద్ద రాజన్న, రాంకుమార్, ఎంపిటిసిలు, మాణిక్‌రావు, లక్ష్మి వెంకట్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూట్రిషన్ ప్లస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో శనివారం న్యూట్రిషన్ ప్లస్ టీం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి చేశారు. మున్సిపల్ కమీషనర్ అంజయ్య, టౌన్ ఎస్సైలు అంజన్న, రాజ్యలక్ష్మి, ప్రముఖ వైద్యులు సాయి వివేక్ ముఖ్య అతిథులుగా హాజరై మజ్జిగ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారంలో మూడు పర్యాయాలు ఉచితంగా మజ్జిగ పంపిణి చేస్తూ ప్రజల దాహార్తి తీరుస్తున్న న్యూట్రిషన్ ప్లస్ టీం సేవలు అభినందనీయమని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ సేవలను మారుమూల గ్రామాలకు కూడా విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ సుమిత్, టీం సభ్యులు ప్రకాష్ కట్వాని, రాహుల్ బియాని, నికూరే నాగేందర్, టి. సురేందర్‌రావు, హెచ్. రాజన్న, ఎన్ సతీష్, ఫారూఖ్, కార్తిక్, దేవా, లక్ష్మి, నీలం బియాని, పూజ పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణపై జూనియర్ పంచాయతీ కార్యదర్శుల హర్షం

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణపై ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రాలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడుల అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్‌లకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాలువా కప్పి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యూలరైజేషన్ ప్రక్రియను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షుడు కె. కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, సంతోష్, లావణ్య, దేవిక, దివ్య,సుమలత, హరీష్,ప్రసాద్, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేసేది జర్నలిస్టులే

## - టిఎన్జీవో జిల్లాఅధ్యక్షులు మామిడి రమేష్


నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అనునిత్యం ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేది జర్నలిస్టులు అని జగిత్యాల జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు మామిడి రమేష్ అన్నారు. శనివారం మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు గుమ్ముల అశోక్ జగిత్యాల పట్టణంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం డైరీని అందజేశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సోదరులు భూమేష్, సురేష్, నరేంధర్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# డెడ్ స్టోరేజీ దిశగా కడెం ప్రాజెక్టు నీటిమట్టం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



కడెం ప్రాజెక్టులో ఉన్న నీటిమట్టం క్రమంగా డెడ్ స్టోరేజ్ దిశగా చేరుకుంటుంది. కడెం ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 700 అడుగులు కాగా, శనివారం ఉదయం ప్రాజెక్టులో 677.27 అడుగులకఉ నీటిమట్టం ఉందని అధికారులు వెల్లడించారు. ఆ ప్రాజెక్టులో నీటిమట్టం 675 అడుగులకు చేరుకుంటే దాన్ని డెడ్ స్టోరేజ్‌గా పరిగణిస్తారని వారు స్పష్టం చేశారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రాజెక్టులో నీటిమట్టం వేగంగా తగ్గిపోతుంది. ఎగువ ప్రాంతాలలో వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులోకి ప్రస్తుతం వరదనీరు రావడం లేదు. అయితే మిషన్ భగీరథ, ఇతర నీటి అవసరాల నిమిత్తం ప్రాజెక్టు నుంచి 118 క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని అధికారులు వివరించారు.

# టిజెఎస్ గోడప్రతుల ఆవిష్కరణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తెలంగాణ జనసమితి మూడవ ప్లీనరీ, వాల్‌పోస్టర్లను ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తిలక్‌రావు ఆవిష్కరించారు. శనివారం ఖానాపూర్ విశ్రాంతి భవనంలో జరిగిన ఓ కార్యక్రమలో తెలంగాణ జనసమితి పార్టీ ఆధ్వర్యంలో జూన్ 4వ తేదిన సూర్యపేట జిల్లా కేంద్రంలో జరుపతలపెట్టిన మూడవ ప్లీనరీ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కడపత్రి తిలక్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పోరాటం చేస్తున్న తెలంగాణ జనసమితి ప్లీనరీకి భారీ ఎత్తున ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాను అభివృద్ధి చేయడంలో జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు విఫలం

**-బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్**

మంచిర్యాల, ప్రభాతవార్త



శనివారం రోజు మంచిర్యాల పట్టణంలోని ఎమ్ కన్వెన్షన్ హాల్‌లో బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వం 9ఏండ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మే 30 నుండి జూన్ 30 వరకు మహాజన్ సంపరన్క కార్యక్రమం చేపట్టాలని బిజేపి రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. మహాజన్ సంపర్క్ కార్యక్రమంలో భాగంగా మోదీ సంక్షేమ పథకాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పై ప్రజల్లోకి తీసుకువెళ్ళడం జరుగుతుందని తెలిపారు. ఈ 9ఏండ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని అన్నారు. నూతనంగా ఏర్పడిన మంచిర్యాల జిల్లాను అభివృద్ధి చేయడంలో జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలం చెందారని అన్నారు. జిల్లాలో ఉన్న విద్యార్థుల ఉన్నత చదువుల కోసం కావాల్సిన ప్రభుత్వ విద్యాసంస్థలు జిల్లాకు తీసుకురావడంలో ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. మంచిర్యాల జిల్లా అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి వస్తేనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి పల్లె గంగారెడ్డి, ముల్కల్ల మల్లారెడ్డి, పొనుగోటి రంగరావు, మల్లికార్జున్, పెద్దపల్లి పురుషోత్తం, ఆరుముల్ల పోశం, నంగునూరి వెంకటేశ్వర్ గౌడ్, రజనీష్ జైన్, మునిమంద రమేష్, సుదర్శన్, జిల్లా పదాదికారులు, రాష్ట్ర స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## షీటీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :




కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్, ఎన్టీఆర్ చౌరస్తాలో శనివారం షీటీం సేవలపై అవగాహన కల్పించినట్లు షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం, ఆధ్వర్యంలో షీటీం సేవల వినియోగంపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. షీటీం పనితీరు. షీటీం సేవలపై మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు,బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు,లింగ సమానత్వం, తదితర వాటి గురించి వివరించారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 8712670565 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు సునిత, రమా పాల్గొన్నారు.

## తెలంగాణ మహార్ సంఘం లోగో ఆవిష్కరణ

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :



తెలంగాణ మహార్ సంఘం లోగోను శనివారం భారతీయ జనతా పార్టీ కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహార్ కులస్థులు ఆర్థికంగా , సమాజికంగా, విద్యాపరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ఐక్యంగా ఉండాలని మహార్ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకుడు జాడి దిపక్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహార్ కులస్థులు ప్రభుత్వం అందించే ఫలాలు అందాలంటే ఐక్యమై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహార్ చరిత్ర తెలుసుకొని మహార్‌ల కుల దృవీకరణ పత్రం ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిట్రికల్ రచయిత సూరన్న, మేడి కార్తిక్, దుర్గం విశాల్ ఉన్నారు.

## డోంగ్రీ రేవయ్యను సన్మానించిన జిల్లా ఎస్పీ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :



ఇటీవల విడుదలైనటువంటి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్‌లో 410 ర్యాంక్ సాధించిన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం తుండెగ గ్రామానికి చెందిన డోంగ్రి రేవయ్యను జిల్లా ఎస్పి కె.సురేష్‌కుమార్ శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ కృషి,పట్టుదల ఉంటే ప్రతీ ఒకరూ వియజం సాధించవచ్చుని తెలిపారు. డోంగ్రి రేవయ్య ప్రత్యేక్ష నిదర్శనమని తెలిపారు. ఒక మారుమూల పల్లెటూరు గ్రామానికి చెందిన ఒక సాధారన వ్యక్తి సవిల్ సర్వీసెస్ సాధించడం ప్రతీ ఒక్కరికి స్పూర్తినిస్తుందని తెలిపారు. యువత రేవయ్యను స్పూర్తిగా తీసుకొని జీవితంలో మంచి విజయాలు సాధించాలని తెలియజేశారు.

## అందవెల్లి వంతెన మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**... ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి పెద్దవాగుపై వంతెన నిర్మాణ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గుత్తేదార్లను ఆదేశించారు. శనివారం వంతెన నిర్మాణ మరమ్మతు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వంతెన పిల్లర్లు కూలిపోవడం ఆయా మండలాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని వర్షాకాలం సమీపిస్తున్నందున వంతెన నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు.


## వీఓఏలకు మద్దతు తెలిపిన భాజపా నాయకులు

సిర్పూర్(టి), ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండలంలోని మండల సమైక్య కార్యాలయం ఎదుట ఐకేపి వీఓఏల నిరవధిక సమ్మె 41వ రోజుకు చేరుకుంది. శనివారం రోజున విఓఏలు బీజేపి నాయకులు హరీష్‌బాబు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలలోని మహిళల అభ్యున్నతికి వారిని సంఘాలుగా ఏర్పాటుచేసి ప్రజల అభివృద్ధి కొరకు ప్రభుత్వ పథకాలను మహిళలకు ప్రజలకు చేరవేయుటలో భాగస్వామ్యం కలిగి పని చేయడం జరుగుతుందని అన్నారు. విఓఏలకు గౌరవ వేతనం 3900 రూపాయలు తీసుకుంటున్నారు. వారికి కనీస వేతనం 26 వేలు , పీఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ములే శంకర్ , సాయి శ్యామ్‌రావు, అనిల్ నాగపురి పాండు మండల అధ్యక్షుడు అంగాల సతీష్, ప్రధాన కార్యదర్శి బోర్కుటే జయంత్, బోర్కుట్ దామోదర్, జ్యోతి , దసులు ప్రమేలత, స్వన్న, జము, సునిత, మోహన్, బొర్కుట్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## పోగొట్టుకున్న ఫోన్‌ని సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి అప్పగించిన లక్షెట్టిపేట ఎస్ఐ లక్ష్మణ్

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ పరిధి కొత్తూర్‌కు చెందిన గొల్ల వెంకన్న ఫోన్ ఎక్కడో పడిపోవడంతో లక్షెట్టిపేట పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ని గుర్తించి శనివారం బాధితునికి అందజేయడమైంది. ఈ సందర్భంగా లక్షెట్టిపేట ఎస్ఐ లక్ష్మణ్ మాట్లాడుతూ ఎవరైనా వారి సెల్ ఫోన్ ఎవరైనా దొంగిలించిన, పోగొట్టుకున్నట్లయితే ఫోన్ వివరాలు సి.ఈ.ఐ.ఆర్‌లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.

## పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాలకు చెందిన మాదాసు రమేష్ అనే 46 సంవత్సరాల వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తాలలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు వ్యవసాయం చేస్తూ తనకున్న ఆటో ట్రాలీ నడుపుకుంటూ కటుంబాన్ని పోశించుకుంటున్నాడు. వనస్థాపం చెందిన తను ఈ నెల 24వ తేదీన సాయంత్రం తన ఇంటి ముందు కూర్చుని ఆలోచిస్తు పురుగుల మందు త్రాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం కరీంనగర్ తరలించారు. అక్కడ కూడా రమేష్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించిందని మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం రోజున రాత్రి చనిపోయాడు. మృతునికి భార్య, ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని లక్షెట్టిపేట ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

## ఎయిర్ క్రాఫ్ట్ ఇంజనీరింగ్ ఎంట్రన్స్‌లో సత్తా చాటిన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థి

**-అభినందించిన సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రటరీ కె.శారద**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సిఓఈ బెల్లంపల్లి మరోసారి జాతీయ స్థాయిలో తన సత్తా చాటింది. సిఓఈలో ఎంపిసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పంచెర్పుల శ్రీనివాస్ ఇండియన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజనీరింగ్ ద్వారక, న్యూఢిల్లీలో సీటు సాధించాడు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ క్రాఫ్ట్ ఇంజనీరింగ్, ద్వారక(న్యూఢిల్లీ)లో సీటు అభించినట్లు అడ్మిషన్ కార్డు అందుకున్నట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ కుంభంపాటి శారద ప్రత్యేకంగా ఫోన్ ద్వారా శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గురుకులాల్లో ఎయిర్ క్రాఫ్ట్ ఇంజనీరింగ్‌లో సీటు సాధించిన తొలి విద్యార్థిగా ఖ్యతి పొందడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అరుదైన, అత్యున్నతమైన కోర్సులకు విద్యార్థులు ఎంపికమ్యేలా ప్రత్యేక శిక్షణ ఇస్తున్న అధ్యాపకులను ఎమ్మెల్యే చిన్నయ్య అభినందించారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# వైద్య కళాశాల తరగతులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలి

**-రాష్ట్ర ఆరోగ్య కార్యదర్శి రిజ్వి**



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :* 2023-24 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన వైద్య కళాశాలలో తరగతులు ప్రారంబించే విధంగా చర్యలు చేపట్టిన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ఆరోగ్య కార్యదర్శి రిజ్వి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్ టిఎస్ఎంఎస్ఐడిసి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, టిఎస్ఎంఎస్ఐడిసి ఇంజనీర్లతో వైద్య కళాశాలల నిర్మాణ వసతుల కల్పన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య కార్యదర్శి రిజ్వి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వేగవంతంగా అందించేం దుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచే విధంగా రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు ప్రారంభిం చడం జరుగుతుందని, ఈ క్రమంలో చేపట్టిన కళాశాలల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల వడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టరేట్ బోర్కడే హేమంత్ సహదేవరావు , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణ, వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగార్జున చారి, టిఎస్ఎంఎస్ఐడిసి ఇంజనీర్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయని, రెండు విడతల వారిగా పనులు



వేగవంతం చేసేందుకు చర్యలు చేపడతున్నామని తెలిపారు. వైద్య కళాశాలల భవనంలో తలుపులు, కిటికిల ఏర్పాటు, రంగులు వేయుట పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసకు ఉంటున్నామని తెలిపారు. కళాశాలలో వైద్య విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థుల కోసం వసతి కల్పించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జూన్ 15వ తేదీ లోగా పనులు పూర్తి చేసే విధంగా కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 5 నుండి రెండో విడత గొర్రెల పంపిణి

**-లబ్దిదారులకు అవగాహన కార్యక్రమం**

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*




రెండో విడత గొర్రెల పంపిణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి సురేష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన రెండో విడత గొర్రెల పంపిణి అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 5 నుండి రెండో విడత గొర్రెల పంపిణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, లబ్దిదారులు వాటిని సద్వినియోగగం చేసుకోవాలన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని రీతిలో తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. గొర్రెల పంపిణి ద్వారా యాదవుల ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి సురేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణి కార్యక్రమంలో భాగంగా 1508 మందిని గుర్తించామని వీరిలో 485 మంది లబ్దిదారులు తమ యొక్క వాటా మొత్తాన్ని 43700 రూపాయలను జిల్లా కలెక్టర్ అకౌంట్‌లో జమ చేయడం జరిగిందని, వీరికి జూన్ 5వ తేదీ నుండి మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా నుండి గొర్రెల కొనుగోలు చేసినట్లు తెలిపారు ప్రతీ మండలానికి ఒక జిల్లా అధికారి ఇంచార్జిగా నియమించడం జరుగుతుందని ఈ అధికారి ఆధ్వర్యంలో పంపిణి నిర్వమిస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ మల్లికార్జున్ మాట్లాడుతూ లబ్దిదారులు తమ వాటా మొత్తన్ని తొందగా జమ చేయడంతో పాటు, వారి యొక్క కుల దృవీకరణ పత్రం ఆధార్, బ్యాంకు పాస్ బుక్, నామిని ధ్రువీకరణ పత్రాలను, మరణించిన లబ్దిదారులు డిపెంటెంట్ డెత్ సర్టిఫికెట్స్, నామిని యొక్క దృవీకరణ పత్రాలను ఆయా మండలాల పశువైద్యాధికారికి సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యఅధికారి డాక్టర్ మురళీకృష్ణ, సర్పంచ్‌లు భీమేష్, మహేష్, నాయకులు పెంటయ్య పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన ప్రమాదం..

**-తాగునీటి సేకరణకు వెళ్లిన ముగ్గురు మహిళలు ప్రమాదవశాత్తు బావిలో పడి తీవ్ర గాయాలు**

**-ఆసుపత్రికి తరలింపు**

*జైనూర్, ప్రభాతవార్త :* భానుడి ప్రతాపంతో సతమతమవుతూ తాగునీటి కోసం బావికి వెళ్లిన ముగ్గురు మహిళలు ప్రమాదవశాత్తు బావిలో పడిన సంఘటన ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని గౌరీకోలాం గూడాలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆత్రం జైతు బాయి, సిడం వెూతుబాయి, ఆత్రం సోము బాయిలు శని వారం సాయంత్రం తాగునీటి సేకరణ కోసం గ్రామ శివారులో గల బావిలో వెళ్లారు. నీరు సేకరిస్తున్న క్రమంలో బావిపై నిల్వ ఉంచిన కర్రె తెగిపోవడంతో ఈ ముగ్గురు మహిళలు ప్రమాదవశాత్తు బావిలో పడ్డారు. కారణంగా తీవ్ర గాయాల పాలయ్యారు. విషయం గమనించిన స్థానికులు తాడు కట్టి బావిలో దిగి అతి కష్టం మీద వీరిని బావ బయట తీశారు గాయాలు కావడంతో హుటాహుటిన చికిత్స కోసం జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరించారు.నీటి సేకరణ కోసం వెళ్లిన ఈ ముగ్గురు ఆదివాసి మహిళలు బావిలో పడగా త్రుటిలో ప్రమాదం తప్పింది. గ్రామానికి నీరు సరఫరా కాకపోవడంతో ప్రమాదవకరమైన





పరిస్థితుల్లో ఉన్న ఈ బావికి నీటి సేకరణ కోసం వెళ్లాల్సి వచ్చిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు గ్రామంలో నెలకొని ఉన్న తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి దోస్త్ సహాయక కేంద్రం

*కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :* కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రవేశాలు పొందే విద్యార్థుల కొరకు జిల్లా స్థాయి దోస్త్ సహాయక కేంద్రాన్ని (హెల్ప్ లైన్ సెంటర్) ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్



లక్ష్మినర్సింహం తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీ ప్రవేశాల విషయంలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఏర్పడితే కళాశాలలోని సహాయ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు విద్యార్థులు 7013607011, 9440194179ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

# దళితబంధుతో ఆర్థికంగా ఎదగాలి

**ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

*కాగజ్‌నగర్, ప్రభాతవార్త :*



దళితులను ఆర్థికంగా ఎదిగేందుకే దళితబంధు పథకాన్ని సీఎం కేసిఆర్ అమలు చేశారని అన్నారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో దళితబంధు పథకం ద్వారా పెంచికల్‌పేట్ మండలంలోని కమ్మర్‌గాం గ్రామానికి చెందిన దుర్గం బిక్కయ్యకు మంజూరైన ఫౌల్ట్రీఫాం కొరకు వ్యాన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసిఆర్ దళితుల అభివృద్ధికి దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని, దళిత సోదరులు సమాజంలో ఆర్థికంగా ఎదగాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సీఎం కేసిఆర్‌కు దళిత సోదరులందరిని తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

# మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

*జైనూర్, ప్రభాతవార్త :*



గ్రామంలో ప్రజా అవసరాల దృష్ట్యా మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలోని కాసిపటేల్ గూడ గ్రామానికి మాజీ ఎంపిపి కొడప ధర్మారావు, జడ్పిటిసి కొడప విశ్వంబర్‌రావు , దేవరి ఆత్రం గున్వంత్‌రావు, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ కనక గంగారం శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే ఆత్రం సక్కు కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో మురుగు కాల్వాలు, అంతర్గత సిమెంట్ రహదారులు, షెడ్లు మంజూరు చేయాలని కోరారు. త్వరలో విన్నవించినా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

*బెజ్జూర్, ప్రభాతవార్త :*



బెజ్జూర్ మండలంలోని చిన్ని సిద్దా పూర్ గ్రామా నికి చెందిన టాకిరే నారా యణ (50) అనే వ్యక్తి శనివారం పురుగుల మం దు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొన్ని నెలలుగా కడుపునొప్పి ఉండడంతో భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో మృతిచెందినట్లు భార్య సంతర్‌బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడి

**- 12 మంది అరెస్ట్...56,810 నగదు, 12 మొబైల్ ఫోన్స్ స్వాధీనం**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో తంగళపల్లి మండలం మండేపల్లి గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్ద శనివారం దాడులు నిర్వహించారు. బహిరంగంగా డబ్బులు పందెం పెట్టుకుని రహస్యంగా పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న 12 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 56,810 నగదు, 12 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం తంగళపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. గంగుల రాము, వి.వివేక్, ఆర్.నాగరాజు, వి.సతీష్, ఎస్.మల్ల్య, కె.శ్రీనివాస్, రాజు, బూక్య సతీష్, పి.రాములు, ఎస్. వెంకటేష్, నాగరాజు, నక్కల గంగులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మారుతి మాట్లాడుతూ సులభంగా సంపాదనకు అలవాటు పడి కొంత మంది చెడు వ్యసనాలకు అలవాటుపడి చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో నిత్యం టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తామని ఎవరైనా గ్యాంబ్లింగ్, బెట్టింగులు, పేకాట వంటి జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మీ ప్రాంతంలో ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శ్రీనివాస్, అక్షర్, డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**- లారీల ద్వారా ధాన్యాన్ని తరలించేందుకు కష్టపడుతున్న వైనం**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



లారీల కొరతతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పెద్ద మొత్తంలో నిల్వ ఉంది. వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా ధాన్యాన్ని తరలించేందుకు తంగళపల్లి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్లపైకి వచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను, వ్యాన్లను పంపుతూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు. లారీల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అన్నదాతల కోసం వచ్చిపోయే లారీలను ఆపుతూ డ్రైవర్లను బ్రతిమిలాడుతూ లారీలను కొనుగోలు సెంటర్లకు పంపుతూ తూకం వేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లుకు తరలిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, పోలీసుల సహకారంతో కొంతవరకు కొనుగోలు సెంటర్లకు వాహనాలు తరలుతున్నాయి. దీంతో కొంతవరకు రైతులకు బాధలు తప్పుతున్నాయి. కొనుగోలు సెంటర్లు ప్రారంభమైన మొదట్లోనే ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు సరైన ప్రణాళికలు తీసుకుంటే ఇప్పుడు ఇంత ఇబ్బంది ఉండేది కాదని రైతులు వాపోతున్నారు. రైతుల కోసం సహకారం అందించడానికి రోడ్లపైకి వచ్చి అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రజలు అభినందిస్తున్నారు.

## కృష్ణవేణిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*మంథని - ప్రభాతవార్త*



మంథని పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 2020-21 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థుల గెట్‌టుగెట్ పార్టీని శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. కరోనా సమయంలో పదవతరగతి పూర్తి చేసుకున్న తరువాత ఇంటర్ కోసం వివిధ ప్రాంతాల్లోని కళాశాలలకు వెళ్లిన విద్యార్థులంతా రెండేళ్ల తరువాత పాఠశాలలో ఏర్పాటు చేసిన పూర్వవిద్యార్థుల సమ్మేళనానికి హాజరై సహచరులను, గురువులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి వారి భవిష్యత్తు చదువుల గురించి చర్చించుకున్నారు. అనంతరం గురువులకు సన్మానం చేశారు. తమ బ్యాచ్ విద్యార్థుల ద్వార భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాఫర్, డైరక్టర్ సుదర్శన్‌రెడ్డితో పాటు ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథనిలో జవహార్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు

*మంథని - ప్రభాతవార్త*



భారతదేశ మాజీ ప్రధాని దివంగత నాయకుడు జవహార్‌లాల్ నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి మొదటి ప్రధానిగా పనిచేసి నెహ్రూ దేశానికి ఎంతో సేవచేశాడని స్వాతంత్ర పోరాటంలో అగ్రబాగాన నిలచిన వ్యక్తి అన్నారు. నెహ్రూ ఆశయసాధనకు అందరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, కౌన్సిలర్లు పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, నాయకులు పేరవేన లింగయ్య, కిషన్, నాగుల రాజయ్య, భండారి ప్రసాద్, ఆజీంఖాన్, శ్రీనివాస్, మార్వాక నిహారిక, ఇందరాపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం లారీలను త్వరితగతిన మిల్లర్లు దిగుమతి చేసుకోవాలి

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్‌మిల్లులకు వచ్చిన లారీలను మిల్లర్లు త్వరితగతిన దిగుమతి చేసుకుని వరిధాన్యం కొనుగోలు ప్రక్రియకు సహకరించాలని పెద్దపల్లి డిఎస్‌వో తోట వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శనివారం మార్కెట్ యార్డును సందర్శించిన అనంతరం వారు జిల్లా రైస్‌మిల్లర్లతో మాట్లాడి దిగుమతి కాకుండ ఉన్న లారీల్లోని ధాన్యాన్ని దిగుమతి అయ్యేలా చూశారు. ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా వెనువెంటనే ధాన్యం దిగుమతి చేసుకుని రైతులకు సహకరించాలని వారు కోరారు. వీరివెంట సిఈవో మామిడాల ఆశోక్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## పూసల సమర శంఖారావాన్ని విజయవంతం చేయండి

*మంథని - ప్రభాతవార్త*



పూసల కులస్థుల సమస్యల సాదనకోసం ఈనెల 28న చేపట్టిన ఛలో కరీంనగర్ పూసల సమర శంఖారావాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పూసల సంఘం రాష్ట్ర నాయకుడు గుంటుపల్లి సమ్మయ్య కోరారు. పూసల కులాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఎంబిసిలో కేంద్రంలో డిఎన్టీలో కలుపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పూసల శంఖారావానికి ముఖ్యఅథితులుగా రాష్ట్ర బిసిసంక్షేమ మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరు విజయవంతం చేయాలని పూసల సంఘం ప్రధానకార్యదర్శి కావేరి శ్రీనివాస్, చేసు రవి, గురువేశ్, కావేటి రాజేశ్వరి, పద్మ తదితరులు కోరారు.

## విత్తన దుకాణాలపై టాస్క్ ఫోర్స్ సీఐ కృష్ణ తనిఖీలు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలోని విత్తన దుకాణాలను శనివారం పెద్దపల్లి టాస్ఫోర్స్ సిఐ కృష్ణ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్స్ బిల్ బుక్స్ చెక్ చేసి రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వీరి వెంట జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూషలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## జవర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



బడుగు బలహీన వర్గాల మహిళల మైనార్టిల అభివృద్దికి కొసం ఎన్నో పథకాలు తీసుకొచ్చి మహానీయుడు జవర్‌లాల్ నేహ్రు అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని నేహ్రు పార్క్‌లోని విగ్రహానికి పూలమాలను పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ పండిత్ జవర్ నేహ్రు భారత దేశ మొదటి ప్రధానగా దేశ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు,సంస్కరణలు తీసుకవచ్చిన నాయకుడు అని అన్నారు.వైద్య,విద్య పరంగా ఎన్నో సంస్కరణలు తీసుకచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను ప్రతిష్టపరిచి భారతదేశాన్ని ముందుకు నడిపిన మహానీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు అకునూరి బాల్‌రాజ్, సూర దేవరాజ్, శ్రీరాములు, శ్రీనివాస్, చిందం శ్రీనివాస్, సతీష్, భాను తదితరులు పాల్గొన్నారు.

## అతిథి ఉపాధ్యాయుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని నేరెళ్ల గ్రామంలో ఉన్న తెలంగాణ గురుకుల విద్యాలయం విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు ఖాళీగా ఉన్న అతిథి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.రాధ తెలిపారు. సంస్కృతం-1, ఆంగ్ల-1, గణితం-3, రసాయనం-1, భౌతిక-1, వృక్ష-1, జంతుశాస్త్రం-1, సామాన్య-1, సాంఘీకశాస్త్రం-1, వ్యాయామ ఉపాధ్యాయురాలు-1 పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అర్హులైన, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోపు పాఠశాలలో స్వయంగా విచ్చేసి దరఖాస్తు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు కోరారు.

## మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి నాయకులు

*మంథని - ప్రభాతవార్త*

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకుని తెలుగుదేశంపార్టీ నిర్వహిస్తున్న మహానాడుకు శనివారం మంథని నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఆంద్రప్రదేశ్ లోని రాజమండ్రిలో జరుగుతున్న మహానాడులో పాల్గొనటానికి నియోజకవర్గం టిడిపి ఇంఛార్జీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా పార్లమెంటరీ పార్టీ నాయకుడు మెండె రాజయ్య, భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకుడు అందె భాస్కరాచారి, తెలుగుయువత నాయకుడు బడుగు మహేశ్ పాల్గొన్నారు.

# రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ పనులను ప్రారంభించాలి

## - ఎంపీ సోయంబాపురావు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ మండలంలోని యాపల్‌గూడ గ్రామ వద్ద రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ భూముల విషయంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం భారతీయ జనతా పార్టీ సహించదని ఎంపీ సోయం బాపురావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో సోయంబాపురావు మాట్లాడారు. రైతులను మోసం చేసి మాయమాటలు చెప్పి తీసుకున్న భూములను వెంటనే తిరిగి ఇచ్చేయాలన్నారు. గతంలో జిల్లా కలెక్టర్ ఈవిషయమై రైతులకు



సానుకూలంగా ఉత్తర్వులు జారీ చేశారని, కానీ అది అమలు కాకముందే వారిబదిలీ అయ్యిందని, రైతుల జీవితాలతో ఆడుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే జోగురామన్న వెంటనే రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ పనులను ప్రారంభించాలి లేదా రైతులకు వారి భూములను తిరిగి ఇవ్వాలని అన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ మాట్లాడారు. దాదాపు 800 ఎకరాలు సున్నపు రాయి ముడి పదార్థాలు గల భూముల నున ఈ ఫార్యక్టరీకి లీజుగా కేంద్రం ఇచ్చింది. 150 ఎకరాల భూములను రైతుల వద్ద నుంచి తీసుకొని వారికి ఉద్యోగాలు వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తాము, ఉపాధిని కల్పిస్తాము అని మాయ మాటలు చెప్పి 40లక్షల విలువైన భూములను అతి తక్కువ ధరకు కేవలం 9లక్షలకు మాత్రమే భూములను కొనుగోలు చేశారన్నారు. తమ స్వార్థం కోసం వారి వాటాలు కుదరక సిమెంట్ ఫ్యాక్టరీ పనులను తుంగలోకి తొక్కేశారన్నారు. ఈసమావేశంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయ్ సర్వీస్ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం

మంచిర్యాల, ప్రభాతవార్త

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసి యేషన్ మంచిర్యాల జిల్లా మంచిర్యాల మండల తాహసిల్దార్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో టిఎన్జీవో ఫంక్షన్‌హాల్ రక్తదాన శిబిరాన్ని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధుసూదన్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని తహసిల్దారుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇట్టి రక్తాన్ని మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటి వారు సేకరంచి తలసేమియా వ్యాధిగ్రస్తులకు, కిడ్నీ దయాలసిస్ బాధితులకు, గర్భిణి స్త్రీలకు ఉపయోగిస్తారని అన్నారు. అనంతరం రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి వారిని అభినం దించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూన్ నాయక్ చేతుల మీదుగా జైపూర్ మండల తహసిల్దార్ రాజేశ్వ ర్‌ని ఘనంగా శాలువాతో సన్మా నించడం జరిగింది. రక్తదాన శిబిరంలో 100 మంది రక్తదానం చేశారని అన్నారు. ఈ కార్యక్ర మంలో మంచిర్యాల ఆర్డీవో వేణు, మంచిర్యాల తహసిల్దార్ రాజేశ్వర్, ట్రస్మా జిల్లా ప్రెసిడెంట్ ఈ.కిషన్, ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు దేశ్‌పాండే, ట్రస్మా జిల్లా కార్యదిర్శ ఎల్.కృష్ణా, ట్రస్మా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.తిరుపతి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా వైస్ చైర్మన్ చందూరు మహేందర్, జిల్లా కోశాధికారి పడాల రవీందర్,



మంచిర్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మేనెజ్‌మెంట్ కమిటీ సభ్యులు వి.మధుసూదన్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, ఎడ్ల కిషన్, వైద్యులు డాక్టర్ అభినవ్, రమేష్ తలసేమియా వెల్ఫేర్ సొసైటి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, తహసిల్దార్ సిబ్బంది, రేషన్ డిలర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ఆలయ భూముల సంరక్షణ, దూప,దీప నైవేద్యం, కామన్‌గుడ్ ఫండ్, ప్రత్యేక అభివృద్ధి నిధులపై సమావేశంలో చర్చించారు. కొత్తగా చేపట్టిన దూప దీప నైవేద్యం పథకం వర్తింపు ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కామన్‌గుడ్ ఫండ్ నిధుల ద్వారా చేపట్టిన ఆలయాల అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. తెలంగాణ దశాబ్ది ఉత్స వాలను దేవాదాయశాఖ తరపున ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ ఆలయంలోనూ ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా కార్యక్ర మాలు చేపట్టాలని సూచించారు. దశాబ్ధి ఉత్స వాల సందర్భంగా దేవాదాయశాఖ నిర్వహించ నున్న ప్రత్యేక కార్యక్రమాలను కమీషనర్ అనిల్ కుమార్ వివరించారు.

**- దేవాదాయ భూములను కబ్జానుంచి విడిపిస్తాం**

దేవాదాయశాఖ భూముల లీజ్ రెంట్లు, భూ రికార్డుల ప్రక్షాళన, ఆలయ భూముల వేలం ప్రక్రియలో పారదర్శకత, ఆయా ఆలయాల పరిసరాల్లోని భూములు, స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులతో చర్చించారు. అన్యాక్రాంతమైన దేవాదాయశాఖకు చెందిన భూములను తిరిగి రాబట్టే విషయంపై



ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా దశలవారీగా ఇప్పటి వరకు 6002 ఎకరాలను తిరిగి స్వాధీనం చేసినట్లు పేర్కొన్నారు. ఆలయ భూములకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల విషయంలో ఆక్రమణదారులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ఎప్పటికప్పుడు తగిన సమాచారాన్ని కోర్టుల ముందుంచాలన్నారు. భూముల విషయంలో కోర్టు కేసుల ప్రగతి ఎలా ఉందనే విషయంపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు.

**- భద్రాద్రి ఆలయ భూముల సంరక్షణకు చర్యలు**

ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర ఆలయ భూముల సంరక్షనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నామని అన్నారు. రామయ్య భూముల సంరక్షణకు ఏపీ ప్రభుత్వం సహకరించాలని మంత్రి కోరారు.

**- బాధ్యతాయుతంగా పనిచేయాలి**

భక్తుల విశ్వాసాలతో ముడిపడి ఉండే దేవాదాయశాఖపై లేనిపోని అబద్దాలతో బురద జల్లేందుకు ప్రతిపక్షాలు కాచుకు కూర్చున్నాయని, ఏ చిన్న పొరపాట్లకు తావివ్వకుండా బాధ్యతగా పనిచేయాలని ఎండోమెంట్ అధికారులను ఆదేశించారు. ఆలయాల ఆదాయాన్ని ఆలయాల అభివృద్ధికే కేటాయిస్తున్నామని, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా ప్రభుత్వమే ప్రధాన ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుందని స్పష్టం చేశారు.

**- యాదాద్రిలో భక్తులకు వసతులు కల్పించాలి**

భక్తులు క్యూలైన్‌లో ఎక్కువ సమయం వేచి ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లు ఆలయ ప్రాంగణంలో వేచి ఉన్న అన్ని సమయాలలో భక్తులకు మంచినీరు అందించాలని మంత్రి సూచించారు. అదేవిధంగా భక్తులు ఎండవేడిమి నుంచి సేద తీరేవిధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వసతుల కల్పనలో ఆలస్యం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధి కారులను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయశాఖ కమీషనర్ అనీల్‌కుమార్, అదనపు కమీషనర్లు జ్యోతి, కృష్ణవేణి, డిప్యూటీ కమీషనర్లు అసిస్టెంట్ కమీషనర్లు, స్తపతి వల్లినాయగం, ఈఈ,డిఈలు పాల్గొన్నారు.

### బీజేపీ ప్రభుత్వమే లక్ష్యంగా

# కార్యకర్తలు కృషి చేయాలి

## - మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని బీజేపీ నేత, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కాగ్నే ఫంక్షన్‌లో నిర్వహించిన ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తనవిగా ప్రచారం చేస్తోందని, వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీతో రాష్ట్రంలో, కేంద్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని, నాయకులు, కార్యకర్తలు బీజేపీని గెలిపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇప్పటి నుంచే పూర్తి స్థాయిలో బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తూ నాయకులతో ఉత్స హం నింపాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆరేళ్లి రాజలింగు, జడ్పీటీసీ పుష్పలత, సిరికొండ జడ్పీటీసీ రఘురామ్, సిరికొండ ఎంపీపీ పెందూర్ అమృత్‌రావు, సీనియర్ నాయకులు సిడాం భీంరావు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు మరప రాజు, స్వచ్ఛ భారతన జిల్లా కన్వీనర్ షేకావత్ దీపక్‌సింగ్ పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్ భవన పనులను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలి

నస్పూర్, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల(కలెక్టరేట్) సముదాయం భవనం పనులను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభానికి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని నిర్మితమవుతున్న సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్లు డి.మధుసూదన్ నాయక్, బి.రాహుల్, డి.సి.పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, వివిధ సేవల నిమిత్తం కలెక్టరేటుకు వచ్చే ప్రజలు వేచి ఉండే ప్రాంతాలు, భవన ఆవరణ, సమావేశ మందిరం పనులను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సేవలన్ని ఒకే చోట అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణాలలో భాగంగా జిల్లాలో చేపట్టిన కలెక్టరేట్ పనులను వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని, అంతర్గత రహదారులు, గ్రీన్ కారిడార్, మురుగు కాలువల వ్యవస్థ, త్రాగునీరు, విద్యుత్ సరఫరా త్వరతిగతిన పూర్తి చేయాలని తెలిపారు. సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల సముదాయం ద్వారా జిల్లా శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండటంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా అందుతాయని, కార్యాలయాలకు తిరిగే అవస్థలు తొలగుతాయని తెలిపారు. సంబంధిత అధికారులు ప్రతి రోజు పనులను పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మంల అధికారి దాసరి వేణు, ఎ.సి.పి తిరుపతి రెడ్డి, జిల్లా గ్రామీణభివృద్ది అధికారి బి.శేషాద్రి, నస్పూర్ తహసిల్దార్ జ్యోతి, నస్పూర్ మున్సిపల్ కమిషనర్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సేంద్రియ వ్యవసాయంపై

# రైతులు దృష్టిసారించాలి

## - జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్‌లో ఘన జీవామృతంతో చీడపీడలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండల




కేంద్రంలోని ఎంపిపి కార్యాలయ ఆవరణలో ఘన జీవామృతం తయారుచేసే విధానంపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల సాగులో పంటలకు, కూరగాయల పెంపకంలో ఆవుపేడ, ఆవుమూత్రం, బెల్లం, శెనగపిండితో తయారుచేసిన ఘన జీవామృతం తయారుచేయవచ్చని అన్నారు. రసాయన ఎరువుల వాడకం వలన కలిగే నష్టాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మహిపాల్‌రెడ్డి, జడ్పిటిసి రాజేశ్వర్‌రెడ్డి, డిఆర్డీవో పిడి విజయలక్ష్మి, ఎంపిడివో సరోజ, తహసిల్దార్ సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.